నమూనా - 8

[ 13 (1), 26 నియమాలను చూడండి ]

ఓటర్ల జాబితాలో చేర్చిన వివరములను సవరించుట కొరకు దరఖాస్తు

ఓటర్ల నమోదు అధికారిగారికి,

_____________ శాసనసభ/£పార్లమెంటరీ నియోజకవర్గం.

మహాశయా,

పైన తెలియజేసిన నియోజక వర్గం ఓటర్ల జాబితాలో నా విషయమై నమోదయిన ఎంట్రీలు సక్రమంగాలేవని, వాటిని సరిదిద్దాలని కోరుతున్నాను. సరైన వివరాలను ఈ క్రింద తెలియజేస్తున్నాను.

పూర్తి ముఖం కనిపించే విధంగా (3.5 సెం.మి X 3.5 సెం.మి) పాస్‌పోర్ట్ సైజు ఫోటో ఒకదానిని అంటించండి.

| | | | |
|---|---|---|---|
| I. దరఖాస్తుదారుని వివరములు | పేరు : | ఇంటి పేరు (ఏదేని) : | |
| ఓటర్ల జాబితాలోని పార్టు నంబరు: | ఆ పార్టులోని వరుస సంఖ్య : | | |
| .........జనవరి 1వ తేదీనాటికి వయస్సు # : | సంవత్సరాలు: | నెలలు: | లింగం (పురుషుడు/స్త్రీ/ఇతరులు) : |
| పుట్టిన తేదీ(తెలిసినచో) | రోజు: | నెల: | సంవత్సరం : |
| * తండ్రి/తల్లి/భర్త పేరు: | పేరు: | ఇంటిపేరు (ఏదైనా): | |

II. ప్రస్తుత సాధారణ నివాసం వివరాలు ( పూర్తి చిరునామా)

| | |
|---|---|
| ఇంటి/ డోరు నెంబరు: | |
| వీధి/ప్రాంతం/ప్రదేశం మొహల్లా/రోడ్డు : | |
| పట్టణం/గ్రామం | |
| పోస్టాఫీసు | పిన్‌కోడ్ : |
| తహశీలు /తాలూకా /మండలం /ఠాణా | |
| జిల్లా | |

III. ఓటరు ఫోటో గుర్తింపుకార్డు వివరాలు ( ఈ నియోజకవర్గం లేదా ఇతర నియోజకవర్గంలో జారీచేసినట్లయితే)

ఓటరు ఫోటో గుర్తింపుకార్డు సంఖ్య

నియోజక వర్గం పేరు :

IV. సవరించవలసిన నమోదు వివరాలు

ఈ నమూనాలో పైన తెలియజేసిన సమాచారం అనుసరించి * నాపేరు /* వయస్సు/* తండ్రి /తల్లి /భర్త పేరు /* లింగం /* చిరునామా /* ఓటరు ఫోటో గుర్తింపు కార్డు నంబరును సవరించనగును.:

స్థలం :

తేదీ : ఓటరు సంతకం లేదా వేలి ముద్ర

మీ మొబైల్ నెంబరు / ఇ-మెయిల్ ఐ.డి. (ఆప్షనల్) ........................................ ను దయచేసి తెలియచేయండి.

గమనిక: తప్పుడు వివరణ లేదా ప్రకటన యిచ్చిన లేదా తనకు తెలిసి లేదా తను అబద్ధమని విశ్వసించిన లేదా వాస్తవంకాదని నమ్మి వివరణను ఇచ్చిన ఎవరేని వ్యక్తి ప్రజాప్రతినిధుల చట్టం, 1950 (43 వ చట్టం) లో 31 వ విభాగం క్రింద శిక్షార్హుడు.

£ శాసనసభ లేని కేంద్రపాలితప్రాంతాలు, జమ్మూ, కాశ్మీర్ రాష్ట్రానికి సంబంధించి.

# సంవత్సరాన్ని అంటే 2007, 2008 మొదలైనవాటిని తెలియజేయండి.

* అవసరంలేని వాటిని కొట్టివేయండి.

తీసుకున్న చర్య వివరములు
( నియోజక వర్గపు ఓటర్ల నమోదు అధికారి భర్తీ చేయవలసింది)

ఓటర్ల జాబితాలో పేరు నమోదు సరిచేయవలసిందిగా శ్రీ/శ్రీమతి/కుమారి ______________________________

రివ నమూనాలో దాఖలు చేసిన ధరఖాస్తును అంగీకరించడమైనది* / నిరాకరించడమైనది*.

18*/ 20 */26(4) £ నియమం క్రింద లేదా పురస్కరించుకొని అంగీకరించడానికి* లేదా 17*/ 20 */26(4) £ నియమం క్రింద లేదా పురస్కరించుకొని నిరాకరించడానికి* సవివరమైన కారణాలు:

స్థలం :

తేది : ఓటర్ల నమోదు అధికారి సంతకం ఓటర్ల నమోదు అధికారి ముద్ర

---

£ ఓటర్ల జాబితా తుది ప్రచురణ తరువాత నిరంతరం తాజాపరిచే సమయంలో

* సముచితం కాని ప్రత్యామ్నాయాలను కొట్టివేయండి.

---

ఫీల్డు అధికార్ల రిమార్కులు (అంటే బూత్ స్థాయి అధికారి, డిజిగ్నేటెడ్ అధికారి, పర్యవేక్షణాధికారి )

(ఈ పేజి బాగా మందంగా ఉండాలి. ఆ విధంగా ఉండటం వల్ల ఈ పేజీని పోస్టు ద్వారా పంపించినపుడు చినిగిపోదు / నలిగిపోదు)

| |
|---|
| తీసుకున్న చర్యకు సంబంధించిన సమాచారం<br>(పేజి లోని II వ విభాగాన్ని నియోజకవర్గంలోని ఓటర్ల నమోదు అధికారి పూర్తి చేసి I వ విభాగంలోని దరఖాస్తుదారుడు ఇచ్చిన చిరునామాకు పోస్టు చేయాలి) |

---------------------------------------------------------- మొదటి మడత ----------------------------------------------------------

I వ విభాగం

| |
|---|
| పంపించేటప్పుడు ఓటర్ల నమోదు అధికారి పోస్టేజి స్టాంపును అంటించాలి |

**శ్రీ / శ్రీమతి / కుమారి ---------------------------------------------------------------------- 6వ నమూనాలో దాఖలు చేసిన దరఖాస్తు

| | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|
| ** (పూర్తి చిరునామా) | | | | | | | |
| ఇంటి/ డోరు నెంబరుః | | | | | | | |
| వీధి/ప్రాంతం/ప్రదేశం /మొహల్లా/రోడ్డు ః | | | | | | | |
| పట్టణం/గ్రామం | | | | | | | |
| పోస్టాఫీసు | పిన్‌కోడ్ ః | | | | | | |
| తహశీలు /తాలూకా /మండలం /ఠాణా | | | | | | | |
| జిల్లా | | | | | | | |

** దరఖాస్తుదారుడు పూర్తి చేయాలి

---------------------------------------------------------- రెండవ మడత ----------------------------------------------------------

II వ విభాగం

(ఎ) అంగీకరించి -------------------------------- అసెంబ్లీ నియోజకర్గంలో ---------------- భాగం----------------వరుస నెంబరులో ఆ ప్రకారంగా సవరించడమయింది.

(బి) ------------------------------ కారణానికిగాను తిరస్కరించడమయింది.

తేది ః

ఓటర్ల నమోదు అధికారి

(చిరునామా)-----------------------------------
-----------------------------------------------
-----------------------------------------------
---------------------------------------------

-------------------------------------------------------------------------------------------------------------------------------

దరఖాస్తుకు రశీదు

** శ్రీ/శ్రీమతి/కుమారి ----------------------------------------------------- **చిరునామా -----------------------------------------------------

------------------------------------ నుండి 6వ నమూనాలో దరఖాస్తు స్వీకరించడమైనది.

తేదిః

ఓటరు నమోదు అధికారి తరపున దరఖాస్తు స్వీకరించే అధికారి సంతకం

చిరునామా_____________________________________

** దరఖాస్తుదారు భర్తీచేయాలి

-------------------------------------------------------------------------------------------------------------------------------

## 8వ నమూనా దరఖాస్తును భర్తీచేయుడానికి మార్గదర్శక సూత్రాలు

### సాధారణ సూచనలు

**8వ నమూనాను ఎవరు దాఖలు చేయువచ్చును.**

1. ఆయన/ఆమె వివరములు ఇప్పటికే ఓటర్ల జాబితాలో ముద్రించబడి అట్టి ఓటర్ల జాబితాలో వివరములను సరిదిద్దవలసిందిగా కోరుతున్నట్టి వ్యక్తి ఈనమూనాను దాఖలు చేయువచ్చును. ఎవరేని ఇతర వ్యకి వివరములను సరిదిద్దవలసిందిగా కోరుతూ 8వ నమూనాలో వేరొక వ్యక్తి దరఖాస్తును దాఖలు చేయరాదు.

**8వ నమూనాను ఎప్పుడు దాఖలు చేయువచ్చును.**

1. ఓటర్ల జాబితాలో నమోదయిన ఒక వ్యక్తి వివరాలను సరిచేయడం కోసం 8వ నమూనాను దాఖలుచేయువచ్చును. నియోజక వర్గం ఓటర్ల జాబితా ముసాయిదా ప్రకటన తర్వాత దరఖాస్తును సమర్పించవచ్చును. ఇందుకోసం నిర్దేశించిన నిర్థిష్ట రోజులలోపే దరఖాస్తును సమర్పించాలి. సవరణ కార్యక్రమాలు ప్రకటించినపుడు ఈ కాలపరిమితి గురించి తగురీతిగా ప్రచారం చేయుబడుతుంది.

2. కేవలం ఒక దరఖాస్తులో మాత్రమే సమర్పించాలి.

3. తుది ఓటర్ల జాబితాలో తనకు సంబంధించిన వివరాలను సరిదిద్దడం కోసం కూడా దరఖాస్తును దాఖలు చేయువచ్చును. సవరణ కార్యక్రమం జరగని సందర్భంలో కూడా దరఖాస్తును చేసుకోవచ్చును. సవరణ జరగని కాలంలో దరఖాస్తును రెండు ప్రతులను సమర్పించాలి.

**8-వ నమూనాను ఎక్కడ దాఖలు చేయువచ్చును.**

*1.* సవరణ కాలంలో ముసాయిదా ఓటర్ల జాబితాను ప్రదర్శించిన ప్రకటించిన ప్రాంతాలవద్ద (చాలామట్టుకు పోలింగ్ స్టేషన్ ప్రాంతాలు), నియోజకవర్గం యొక్క ఎన్నికల రిజిస్ట్రేషన్ అధికారి, సహాయ ఎన్నికల రిజిస్ట్రేషన్ అధికారి వద్ద దరఖాస్తును దాఖలు చేయువచ్చును.

*2.* *సవరణ జరగని సంవత్సరంలోని మిగిలిన కాలంలో దరఖాస్తును ఎన్నికల రిజిస్ట్రేషన్ అధికారి వద్ద మాత్రమే దాఖలుచేయాలి.*

**8-వ నమూనాను ఎలా భర్తీ చేయాలి.**

1. దరఖాస్తుదారుని పేరును ఇదివరకే చేర్చినట్టి సంబంధిత నియోజకవర్గం యొక్క ఎన్నికల రిజిస్ట్రేషన్ అధికారికి దరఖాస్తును సమర్పించాలి. ఖాళీ ప్రదేశంలో నియోజకవర్గం పేరును తెలియజేయాలి.

2. ఓటర్ల జాబితాలో తెలియజేసినవిధంగా మీ పేరును దరఖాస్తులోని 1వభాగంలో వ్రాయండి. ఓటర్ల జాబితాలో మీ పేరు పొడి అక్షరాలలో సంక్షిప్త అక్షరాలలో వున్నప్పుడు మీరు దానిని వివరంగా ముద్రించాలనుకున్నప్పుడు మీ పూర్తి పేరును సవివరంగా వ్రాయవచ్చును. మొదటి గడిలో ఇంటిపేరు కాకుండా పూర్తి పేరును వ్రాయాలి. ఇంటి పేరును రెండవ గడిలో రాయాలి. మీకు ఇంటిపేరు లేని సందర్భంలో యివ్వబడిన పేరును వ్రాయండి. ఓటరు పేరు లేదా ఇంటిపేరులో భాగంలో కులం పేరును వాడనపుడు మినహా కులాన్ని తెలియజేయునవసరం లేదు. శ్రీ,కుమారి, శ్రీమతి, ఖాన్, బేగం, పండిట్ వంటి గౌరవవాచకాలను తెలియజేయువలసిన అవసరం లేదు.

3. ఓటర్ల జాబితాలో మీ పేరువున్న భాగంలో పార్టు నంబరు, వరుస సంఖ్యతో భర్తీచేయండి. ఇది తప్పనిసరి.

4. వయస్సు:
ఇదే విధంగా ఓటర్ల జాబితా ముద్రించిన నిర్దేశపు సంవత్సరం యొక్క జనవరి 1వ తేదీనాటికి మీ వయస్సను సంవత్సరాలు, నెలల్లో సూచించాలి. ఈ అర్హత తేదీని ఓటర్లజాబితా ప్రతిపేజి చివరన ముద్రించడం జరుగుతుంది.

*5.* *లింగం :*
*ఇందుకోసం ఉద్దేశించిన స్థలంలో పూర్తిగా మహిళ/పురుషుడు/ఇతరులు అని వ్రాయండి. మహిళ లేదా పురుషుడుగా వర్ణించడానికి ఇష్టపడనివారు ''ఇతరులు'' అని వ్రాయాలి.*

*6.* *పుట్టిన తేది (లిఖితపూర్వక రుజువుతో)*
తేది, నెల, సంవత్సరం కోసం నిర్దేశించిన స్థలంలో పుట్టిన తేదీని అంకెలలో వ్రాయండి.
పుట్టిన తేదీ రుజువుకు ఈ క్రింది వాటిని జతచేయాలి.

(i). ఒక మున్సిపల్ అధికార వర్గం లేదా జనన మరణాల రిజిస్ట్రార్ జిల్లా కార్యాలయం వారు జారీచేసిన పుట్టిన తేదీ ధృవపత్రం లేదా బాప్టిజమ్ సర్టిఫికెట్ లేదా
(ii). దరఖాస్తుదారు చివరిగా హాజరయిన పాఠశాల (ప్రభుత్వం/ రికగ్నైజ్డ్) నుండిలేదా గుర్తింపు పొందిన ఏదేని ఇతర సంస్థల నుండి జారీచేయబడిన బర్త్ సర్టిఫికెట్ లేదా
(iii). పదవతరగతి లేదా ఆ పైన ఉత్తీర్ణులైన ఎవరైనా వ్యక్తి , పదవతరగతి మార్కుల జాబితాలో పుట్టిన తేదీ పొందుపరచినట్లయితే, అట్టి జాబితా యొక్క నకలును పుట్టిన తేదీ రుజువుకై సమర్పించవలయును, లేదా
(iv). పుట్టిన తేదీ పొందుపరిచిన 8వ తరగతి మార్కుల జాబితా లేదా
(v). పుట్టిన తేదీ పొందుపరిచిన 5వ తరగతి మార్కుల జాబితా లేదా

(vi). 10వ తరగతి లోపు చదవని ఎవరైనా వ్యక్తులు, తల్లిదండ్రులలోఎవరేని ఒకరు అనుబంధం-1లో ఇచ్చిన నిర్ధిష్ట నమూనాలో ఒక ప్రకటనను జతచేయాలి. (తల్లిదండ్రులలో ఒకరు వయస్సుకు సంబంధించిన ప్రకటన ఇచ్చిన సంధర్భంలో , బూత్ లెవెల్ అధికారి / ఓటర్ల నమోదు అధికారి / సహాయ ఓటర్ల నమోదు అధికారి ముందు వెరిఫికేషను కొరకు దరఖాస్తుదారు స్వయంగా హాజరు కావాలి), లేదా

(vii). పదవ తరగతి వరకు చదవని మరియు తల్లిదండ్రులిద్దరూ సజీవంగా లేని వ్యక్తులు, సదరు గ్రామ పంచాయితీ సర్పంచ్ లేదా మునిసిపల్‌కార్పోరేషను / మునిసిపల్ కమిటీ సభ్యులు జారీచేసిన వయస్సును ధృవీకరించేసర్టిఫికేటు.

గమనిక: 18 నుంచి 21 సంవత్సరాల మధ్య వయస్సు కలిగిన దరఖాస్తుదారులు మాత్రమే వయస్సుకు సంబంధించిన ధృవీకరణ పత్రాలను సమర్పించవలయును. మిగిలిన సంధర్భంలో, దరఖాస్తుదారు ఇచ్చిన వయస్సుకు సంబంధించిన ప్రకటననే వయస్సు రుజువుగా తీసుకోబడుతుంది.

7. *బంధువుల పేరు:*

దరఖాస్తుదారు అవివాహిత మహిళ అయితే తండ్రి/తల్లి పేరును తెలియజేయండి. దరఖాస్తుదారు వివాహిత మహిళ అయిన సందర్భంలో భర్త పేరును తెలియజేయాలి. ఈ గడిలో వర్తించని వాటిని కొట్టివేయండి.

8. *సాధారణ నివాస ప్రాంతం :*

మీరు సాధారణంగా నివాసముంటూ ఆ నివాసం క్రింది రిజిస్టర్ కాదలచుకున్నవారు ఆ నివాసం యొక్క ' పిన్‌కోడ్, సహా పూర్తి చిరునామాను దరఖాస్తు నమూనా 2వ భాగంలో తెలియజేయండి.
మీరు సాధారణ నివాస రుజువు కోసం ఈ క్రింది వాటిని జతచేయండి.

(i). బ్యాంకు/కిసాను/పోస్టాఫీసు ప్రస్తుత పాసు పుస్తకం లేదా
(ii). దరఖాస్తుదారుని రేషన్ కార్డు/పాస్‌పోర్ట్/డ్రైవింగ్ లైసెన్స్/ఇన్‌కంటాక్స్ రిటర్న్ లేదా అసెస్‌మెంట్ ఆర్డరు లేదా
(iii). ఆ చిరునామాలో దరఖాస్తుదారు పేరుమీద లేదా ఆయన/ఆమె తల్లి/తండ్రి వంటి బంధువుల పేరుమీద వున్న ఇటీవలి నీటి/టెలిఫోను/ఎలక్ట్రిసిటి/గ్యాస్ కనెక్షను బిల్లులు.
(iv). తెలియజేసిన అడ్రసులో దరఖాస్తుదారుని పేరు మీద అందిన/బట్వాడా యిచ్చిన పోస్టల్ శాఖ పోస్టులు

గమనిక: ఇల్లు లేని వ్యక్తుల విషయంలో, బూత్ లెవెల్ అధికారి దరఖాస్తుదారు ఫారం 6లో ఇచ్చిన చిరునామాను, సదరు వ్యక్తి ఆ చిరునామాలో నిజంగా నిద్రిస్తున్నాడో లేదో తెలుసుకొనుటకు రాత్రి సమయంలో సందర్శిస్తారు. సదరు ఇల్లు లేని వ్యక్తి నిజంగా ఆ చిరునామాలో నిద్రిస్తున్నట్లు బూత్ లెవెల్ అధికారి పరిశీలనలో వెల్లడయితే, నివాస రుజువుకొరకు ఎట్టి ధృవపత్రములు అవసరంలేదు. బూత్ లెవెల్ అధికారి తప్పనిసరిగా ఒకసారి కన్నా ఎక్కువ రాత్రులు ఆ చిరునామాలో పరిశీలన కొరకు సందర్శించాలి.

9. **ఓటరు ఫోటో గుర్తింపుకార్డు వివరములు:**

మీకు ఎన్నికల కమీషను ఇప్పటికే ఒక ఫోటో గుర్తింపు కార్డును జారీచేసినట్లయితే ఆ కార్డు (ముందు భాగంలో ముద్రించినట్టి) నెంబరును, జారీచేసిన తేదీని (కార్డు వెనుకభాగంలో) దరఖాస్తు నమూనాలోని III భాగంలో ఇందు కోసం నిర్దేశించిన స్థలంలో తెలియజేయండి. కార్డుయొక్క రెండువైపులా వున్న స్వంతగా ధృవీకరించిన ఫోటో కాపీని జతచేయండి.

10. **సరిచేయువలసిన నమోదు వివరాలు:**

సరిచేయువలసిన నమోదుల వివరములను మీరు దరఖాస్తులోని iv భాగంలో తెలియజేయాలి. దరఖాస్తులో ఇది అతిముఖ్యమైన అంశం. దరఖాస్తులోని 1వ భాగం నుండి IIIవ భాగంలో అందుకోసం ఇచ్చిన ఖాళీ భాగంలో మీ పేరు, వయస్సు పుట్టిన తేది, బంధువుల పేరు, పురుషులు/స్త్రీ/ ఇతరులు, చిరునామా, ఫోటో గుర్తింపు కార్డు యొక్క ఖచ్చితమైనవివరాలను మీరు సూచించాలి. మీరు అందించిన సమాచారాన్ని ఆధారంగా సరిచేయువలసిన అవసరం వున్న వివరాలపై టిక్ మార్కును పెట్టండి. సవరించవలసిన అవసరం లేని ప్రత్యామ్నాయాలను కొట్టివేయండి.

దేశంలోని అనేక ప్రాంతాలలో ప్రస్తుతం ఓటరు ఫోటోగ్రాపులో ఓటరు జాబితాను ముద్రించడం జరుగుతున్నది. తప్పుడు ఫోటోగ్రాపును సరిదిద్దడం కోసం మరో దరఖాస్తు చేసుకున్నట్లయితే దరఖాస్తులోని iv వ భాగంలో దరఖాస్తుదారుడు "నా ఫోటోగ్రాపు" అని వ్రాయాలి. వీలైతే దరఖాస్తుతోపాటు ఇటీవలే తీయించుకున్న కలర్ పాస్‌పోర్టుసైజు ఫోటోగ్రాపును జతచేయండి..

రశీదు, సమాచార భాగాలలో మీ పూర్తి పేరు, చిరునామా తెలియజేయండి.

మీకు ఇష్టమైతే, దయచేసి మీ మొబైల్ నెంబరు, ఇ-మెయిల్ ఐ.డి.ను నమూనాలో వ్రాయండి. వీటిని ఇచ్చినట్లయితే అవసరమైనపుడు దరఖాస్తుదారునితో ఓటరు నమోదు అధికారి సంప్రదించడానికి వాటిని ఉపయోగించవచ్చును.